వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ సుధీర్ కుమార్ 7 లో



నవ్వే దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శనివారం । 13 । ఏప్రిల్ 2024 । పేజీలు : 8



## వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో
# బీజేపీని ఓడించాలి




- ఉమ్మడి వరంగల్ జిల్లాకు బీజేపీ ద్రోహం చేసింది
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు శ్రీనివాసరావు
- వామపక్షాల ఆద్వర్యంలో జిల్లా సదస్సు

భూపాలపల్లి సూర్య ప్రతినిధి ఏప్రిల్ 12 మేజర్ న్యూస్: రాజ్యాంగం. రక్షింపబడాలన్నా, ప్రజాస్వామ్యం పరిరక్షించా బడాలన్నా కేంద్రంలో బీజేపీని వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జిల్లాలోని వామపక్ష పార్టీల ఆద్వర్యంలో భూపాలపల్లి లోని కొమురయ్య భవన్ లో కేంద్ర ప్రభుత్వ మిగతా 2లో..



## భలే భలే
# తాటి ముంజలు..!



- రుచికి రుచి... ఆరోగ్యానికి ఆరోగ్యం
- రూ. 10కు మూడు చొప్పున విక్రయం
- గ్రామాలు, నగరాలు, పట్టణాల్లో నోరూరిస్తున్న తాటి ముంజలు

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): వేసవికాలం అంటే గుర్తొచ్చేది తాటి ముంజలు. ప్రకృతి సిద్ధంగా లభించే వీటికి ఎండాకాలంలో భలే గిరాకి ఉంది. మామిడి, అరటి, ద్రాక్ష, నారింజ... ఇలా ఏ పండ్లు తీసుకున్నా వాటి పై ఎంతో కొంత రసాయనాల ప్రభావం ఉంటుంది. కానీ తాటి ముంజల పై ఎలాంటి ప్రభావం ఉండదు. ఇవి ప్రకృతి సిద్ధంగా లభిస్తాయి. మండు వేసవిలో ఇష్టపడని వారు ఉండరు. శరీరానికి కావలసిన పోషకాలు వీటిలో కోకొల్లలుగా ఉంటాయి. ఒకప్పుడు పల్లెలకే పరిమితమైన తాటి ముంజలు ఇప్పుడు పట్టణ, నగరవాసుల ముంగిట్లోకి చేరాయి. ఏప్రిల్ నెలలో ఇవి విరివిగా దొరకడంతో మిగతా 2లో..

## ఓటమి భయంతోనే
# వ్యక్తిగత విమర్శలు...

పరకాల ఎమ్మెల్యే, కాంగ్రెస్ వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ రేవూరి ప్రకాష్ రెడ్డి



8 లో

## కేటిపిపి మొదటి దశలో
# నిలిచిపోయిన విద్యుత్ ఉత్పత్తి

గణపురం ఏప్రిల్ 12 మేజర్ న్యూస్ సూర్య:కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రం మొదటి దశ 500 మెగావాట్ల ప్లాంట్‌లో శుక్రవారం విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. సాంకేతిక లోపంతో పాటు బాయిలర్ ట్యూబుల లీకేజీ తో ఉత్పత్తి నిలిచిపోయినట్లు తెలిసింది. వేసవికాలంలో ఎండల తీవ్రతతో బాయిలర్ మిగతా 2లో..



# భలే భలే తాటి ముంజలు..!



మొదటి పేజీ తరువాయి..

చిన్నారుల నుంచి పెద్దల వరకు ఇష్టంగా తింటారు.

## ఊపందుకున్న తాటి ముంజల అమ్మకాలు...

రోజురోజుకు ఎండలు ముదురుతుండడంతో తాటి ముంజల అమ్మకాలు పట్టణాలు, నగరాలు, గ్రామాల్లో ఊపందుకున్నాయి. సీజన్ లోనే లభించడం శరీరానికి చలువ చేస్తుండడంతో జనం ధరను కూడా లెక్కచేయకుండా కొనుగోలు చేస్తున్నారు. పట్టణాలు, నగరాలు, గ్రామాల్లోని ప్రధాన రహదారులకు ఇరువైపులా కుప్పలు కుప్పలుగా పోసి అమ్మకాలను చేపడుతున్నారు.రూ. 10కి మూడు ముంజల చొప్పున అమ్ముతున్నారు.

## ముంజల్లో బోలెడు పోషకాలు...

ముంజల్లో గ్లూకోజ్, విటమిన్లు అధికంగా ఉంటాయి. సెల్యూలోజ్ అధికంగా ఉంటుంది. ఇది ఆహారం జీర్ణం అయ్యేందుకు తోడ్పడుతుంది. జింక్ వంటి ఖనిజ లవణాలు శరీరంలోకి చేరుతాయి.కాల్షియం, ఫాస్పరస్, పొటాషియం, మెగ్నీషియం శరీరానికి తగు మోతాదులో అందుతుంది.మలబద్ధకాన్ని నివారిస్తాయి. తాటి ముంజలు తినడంతో ఎండాకాలంలో శరీరం చలువగా ఉంటుంది.

## కేటిపిపి మొదటి దశలో


# నిలిచిపోయిన విద్యుత్ ఉత్పత్తి

మొదటి పేజీ తరువాయి..

ట్యూబులు లీకేజీ కావడం పరిపాటిగా మారింది. సాంకేతిక లోపాన్ని సరి చేసేందుకు జెన్ కో ఇంజనీరింగ్ అధికారులు ముమ్మర ప్రయత్నం చేస్తున్నారు. కాగా 24 గంటల వరకు సాంకేతిక లోపం సరి కానున్నట్లు తెలిసింది. అనంతరం తిరిగి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించనున్నారు.

## మత్స్యకారులకు వలలో చిక్కున అరుదైన చేపలు

### ఆసక్తిగా పరిశీలిస్తున్న ప్రజలు



కేసముద్రం, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్ (సూర్య): మత్స్యకారుల వలలో అరుదైన చేపలు చిక్కిన సంఘటన మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది.వివరాలలోకి వెళితే... ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మత్స్యకారులు జీజుల వీరభద్రం, పిల్లి శ్రీనివాస్ లు అర్పనపల్లి గ్రామ శివారులో ఉన్న వట్టివాగులో చేపలు పట్టేందుకు వెళ్లారు.ఈ క్రమంలో వాగులో చేపల కోసం వల వేసిన వీరభద్రం కొద్దిసేపటి తర్వాత వలను బయటకు తీసి చూడగా వలలో రెండు అరుదైన చేపలు కనిపించాయి. అరుదుగా కనిపించే ఆ చేపలను చూసి ఆశ్చర్యానికి గురైన వీరభద్రం చేపలను తన ఇంటికి తీసుకవచ్చి నీటితొట్టిలో వేశారు. ఈ సందర్భంగా మత్స్యకారులు జీజుల వీరభద్రం,పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ... తాము రవ్వ, బొచ్చె, వాలుగా గ్రాస్ కట్,బంగారు తీగతో పాటు కొన్ని ఇతర రకాల చేపలను చూసామే తప్ప ఇలాంటి అరుదైన చేపలను ఎప్పుడు చూడలేదని తెలిపారు. కాగా విషయం తెలుసుకున్న పలువురు గ్రామస్తులు తరలివచ్చి అరుదైన చేపలను ఆసక్తిగా తిలకించి.. అబ్బా చేపలు భలేగా ఉన్నాయని చర్చించుకున్నారు.

## వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో

# బీజేపీని ఓడించాలి






మొదటి పేజీ తరువాయి..

విధానాలు, మతోన్మాదానికి వ్యతిరేకంగా జిల్లా సదస్సు నిర్వహించారు. ఈ జిల్లా సదస్సుకు సీపీఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, సీపీఎం, జిల్లా కార్యదర్శి బంధు సాయిలు అధ్యక్షవర్గంగా వ్యవహరించగా తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఒకే దేశం, ఒకే చట్టం అంటూ ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్ష తరహా పాలనకు ప్రయత్నిస్తున్నారని, దేశాన్ని హిందూ దేశంగా మార్చి మనువాద రాజ్యాంగాన్ని అమలు చేసేందుకు కుట్ర చేస్తున్నారని అన్నారు. నేడు దేశంలో అవినీతి పరులంతా బీజేపీ లోనే ఉన్నారని, విపక్షాల నాయకులను ఈడీ, సీబీఐ, ఐటీ లను ప్రయోగించి లొంగదీసుకుని బీజేపీ లోకి చేర్చుకుని క్లీన్ చీట్ ఇస్తున్నారని అన్నారు. వీటి నుండి ప్రజల దృష్టిని మరల్చేందుకే రామాలయం, సీఏఏ, హిందూత్వం పేరుతో ప్రజలను మభ్యపెటుతున్నారని అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత దళితులు, మైనార్టీ వర్గాలపై దాడులు పెరిగాయని, దళిత వ్యతిరేక పార్టీ అయిన బీజేపీకి ఎమ్మార్పీఎస్ మద్దతు ఇవ్వడం సరికాదని అన్నారు. బీజేపీ కేంద్రంలో తిరిగి అధికారంలోకి వస్తే ఉన్న రిజర్వేషన్ లను ఎత్తివేయడం ఖాయమని, అలాంటి పెత్తందారుల పార్టీకి ఎమ్మార్పీఎస్ మద్దతు తగదని అన్నారు. బీజేపీ ఉమ్మడి వరంగల్ జిల్లాకు గత పదేళ్లలో నిధుల కేటాయింపులో వివక్ష చూపిందని, విభజన హామీలైన బయ్యారం ఉక్కు, కాజీపేట రైల్వే పరిశ్రమలు నెరవేర్చ లేదని, విద్యుత్ ను కూడా ప్రైవేటు పరం చేయాలని చూస్తున్నారని అన్నారు. రైతులు, కార్మికులు, మహిళలు, నిరుద్యోగులు ఇలా అన్ని వర్గాల ప్రజలకు మోసం చేసిన బీజేపీని ఈ ఎన్నికలలో ఇంటికి సాగనంపాలని కోరారు. సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యులు జె.వెంకటేష్ మాట్లాడుతూ కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతున్న బీజేపీ ప్రజల మౌళిక సమస్యలు పరిష్కరించలేకనే మతోన్మాద ఎజెండా ఎత్తుకున్నదని అన్నారు. గడిచిన పదేళ్లలో బీజేపీ ఇచ్చిన హామీలను నెరవేర్చ లేదని, దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ ప్రశ్నించే శక్తులను నియంతృత్వంగా అణిచి వేసిందని అన్నారు. కేంద్రంలో బీజేపీ విధానాలను రాష్ట్రంలో బీఆర్ఎస్ కూడా అనుసరించుకుంటూ వచ్చిందన్నారు. ఇలాంటి బీజేపీ, బీఆర్ఎస్ లాంటి బూర్జువా పార్టీలకు వ్యతిరేకంగా వామపక్ష ప్రజాతంత్ర లౌకిక శక్తులను కూడ గట్టి ముందుకు సాగాలని అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాతనే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటాయని, సామాన్యుల ఆదాయం తగ్గి ఆదానీ, అంబానీ లాంటి కార్పొరేట్ శక్తుల ఆదాయం పెరగడానికి మోదీ విధానాలే కారణమని, మోడీని ఎన్నికలలో ఓడిస్తేనే పేదలకు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ సదస్సులోఎమ్ సి పి ఐ యు నాయకుడు ఉపేందర్ రెడ్డి సీపీఐ, సీపీఎం, ఎం సీపీఐ, న్యూడెమోక్రసీ, సీపీఎం ఎంఎల్, లిబరేషన్, తదితరులు పాల్గొన్నారు.

# చివరి వరకు బిఆర్ఎస్‌లోనే కొనసాగుతా

## బిఆర్ఎస్ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి

రాయపర్తి ఏప్రిల్ 12 (మేజర్ న్యూస్ సూర్య): తన చివరి వరకు బి ఆర్ ఎస్ పార్టీలోనే ఉంటూ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తామని బి ఆర్ ఎస్ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మూనావత్ నరసింహ నాయకులు అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో బిల్లా సుధీర్ రెడ్డి నరసింహ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ హయంలో ఎనలేని అభివృద్ధి జరిగిందన్నారు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధిపరిచి పాలకుర్తి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో అభివృద్ధిలో ముందు ఉంచారన్నారు పార్టీ కార్యకర్తలు అపోహాలు చెందవద్దని బి ఆర్ ఎస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కృషి చేసి పార్లమెంటు ఎన్నికలలో మన సత్తా చాటాలన్నారు అభ్యర్థి ఎవరైనా గెలుపే లక్ష్యంగా పనిచేయాలన్నారు



## ఆర్టీసీ పరిరక్షణ ఉద్యమ కేసులో

# కోర్టుకు హాజరైన సిపిఐ నేతలు కార్యకర్తలు



మహబూబాబాద్,టౌన్,ఏప్రిల్ 12, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లాలోని కేసులు ఎత్తివేయాలి సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆర్టీసీ నీ పరిరక్షించాలని ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని నాడు ఆర్టీసీ కార్మికుల కోసం ఉద్యమంలో పాల్గొని అనేక పోరాటాలు నిర్వహించిన సిపిఐ నేతలు కార్యకర్తలపై నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం పోలీసులు పెట్టిన అక్రమ కేసుల్లో భాగంగా శుక్రవారం మహబూబాబాద్ జిల్లా కోర్టుకు హాజరైన సిపిఐ నేతలు కార్యకర్తలు. ఈ సందర్భంగా సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్టీసీ నీ పరిరక్షించాలని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ సమ్మె చేస్తుంటే టిఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులను తొలగిస్తామని బెదిరిస్తూ వారిపై లాటి చార్జీచేసి అనేకి కేసులు పెడుతుంటే వారికి మద్దతుగా సిపిఐ పెద్ద ఎత్తున ఆర్టీసీ కార్మికుల కోసం ఉద్యమించిందన్నారు. సిపిఐ పోరాట ఫలితంగా ఆర్టీసీని పరిరక్షించుకొని కార్మికుల సమస్యలన్నీ ఆనాడు పరిష్కరించడంలో సిపిఐ పెద్దన్న పాత్ర పోషించిందని ఆరోజు సిపిఐ నేతలపై కార్యకర్తలపై పోలీసులు ప్రభుత్వం అక్రమంగా కేసులు పెట్టిందన్నారు నాటి కేసులో భాగంగా శుక్రవారం జిల్లా కోర్టుకు 40 మంది సిపిఐ నేతలు కార్యకర్తలు కోర్టుకు హాజరైనారని హాజరైన వారిలో సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సార్దిరెడ్డి, పెరుగు కుమార్, దేశపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి నర్రా శ్రావణ్, వెలుగు శ్రావణ్, ఎండి ఫాతిమా, మంద శంకర్, ఎర్రోజు పద్మ, ఎండి షంషీర్, కూరాకుల పాల్ ఎండి అలీమా, తండ మాధవి, స్వరూప, రమ, కవిత బిచ్యా నాయక్, పవన్, లక్ష్మణ్, లక్ష్మీనర్సు తండ వినోద, రామ నర్సు, మధుకర్, శారద, బాలాజీ కోన సత్యం, నగేష్, శ్రీను, బాలు తదితరులు హాజరయ్యారు.

# పార్లమెంట్ బూతు స్థాయి సమ్మేళనం జయప్రదం చేయండి

కేసముద్రం, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల కేంద్రంలో శుక్రవారం భారతీయ జనతా పార్టీ ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు రడం వెంకన్న గౌడ్ మాట్లాడుతూ మహబూబాబాద్ భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ప్రొఫెసర్ సీతారాం నాయక్ గెలుపు కొరకు పార్టీ సమావేశంలో భాగంగా ఏప్రిల్ 13న ఉదయం 9 గంటలకు బాలాజీ గార్డెన్స్ శనిగపురం రోడ్డు మహబూబాబాద్ పట్టణం లో మహబూబాబాద్ పార్లమెంటు బూతు స్థాయి సమ్మేళనం నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. ఇందులో బూత్ అధ్యక్షులు,బూత్ కోఆర్డినేటర్,బూత్ బి ఎల్ ఎ 2.,మండల పదాధికారులు వివిధ మోర్చాల శ్రేణులు జిల్లా,రాష్ట్రస్థాయి వివిధ హోదాలలో గల ముఖ్య నాయకులు అందరూ ఈ సమావేశానికి తప్పక హాజరు కావాలని కోరారు.ఈ సమావేశానికి జాతీయస్థాయి నాయకులు హాజరవుతున్నారని,పార్టీ పదాధికారులందరూ ఈ సమావేశానికి హాజరై సమావేశాన్ని విజయ వంతం చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో జిల్లా కోశాధికారి ఓలం శ్రీనివాస్,జిల్లా కార్యదర్శి రామడుగు వెంకటాచారి, మండల పార్టీ ప్రధాన



కార్యదర్శులు గాతి వెంకట్ రెడ్డి,బోనగిరి ఉపేందర్, మండల పార్టీ కోశాధికారి లెంకల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనం



తొర్రూర్ ఏప్రిల్ 11 మేజర్ న్యూస్ (సూర్య) : పార్లమెంట్ భూత్ విజయసంకల్ప సమ్మేళనానికి తరలిన బిజెపి శ్రేణులు. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి .రమేష్ గెలుపు కాంక్షిస్తూ శుక్రవారం మడికొండ సత్యసాయి కన్వెన్షన్ లో ఏర్పాటు చేసిన వరంగల్ పార్లమెంట్ పోలింగ్ బూత్ అధ్యక్షుల విజయ సంకల్ప సమ్మేళనానికి తోరూర్ మండలం నుండి బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వెళ్లడం జరిగింది. స్థానిక అన్నారం రోడ్డు ఆర్చ్ వద్ద బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల. శ్రీమాన్, జండా ఊపి వాహనాలు ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి మరోసారి అఖండ విజయం సాధించడం ఖాయమని, ముచ్చటగా మూడోసారి ప్రధాని నరేంద్ర మోడీ కావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి. రమేష్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి ప్రధాని నరేంద్ర మోడీకి కానుకగా అందించేందుకు బిజెపి శ్రేణులు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. వరంగల్ పార్లమెంట్ ప్రజలు విజ్ఞతతో ఆలోచించి ఈసారి బిజెపి అభ్యర్థి .ఆరూరి. రమేష్ తో గెలిపించాలని కోరారు. స్థానికు డైన ఆరోగ్య రమేష్ గెలిపిస్తే మోడీ గారి సహకారంతో వరంగల్ పార్లమెంట్ సమగ్ర అభివృద్ధి కృషి చేస్తానని తెలిపారు. కేంద్రంలో 400 సీట్లతో బిజెపి మూడోసారి అఖండ విజయం సాధించడం ఖాయమని తెలంగాణలో విశేషమైన స్పందన వస్తుందని ఈసారి 12 సీట్లు గెలిచి చరిత్ర సృష్టించడం ఖాయమని, ఆయన జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి తోరూర్ శాఖ అధ్యక్షుడు పల్లె .కుమార్, రూరల్ మండల అధ్యక్షుడు బొచ్చు .సురేష్ ,బూత్ కమిటీ అధ్యక్షులు వివిధ మోర్చాల బాధ్యులు ,ఫైండ్ల.రాజేష్, మంగళపల్లి ..యాకయ్య, గడల. శేఖర్, గట్ల .భరత్ ,సిహెచ్. విజయ్ కుమార్ ,వినయ్ శర్మ, ఆర్ .రాజకుమార్, కాదు. నవీన్, గట్టు .రాంబాబు, విష్ణువర్ధన చారి ,సందీప్, శ్రీనివాస్, శ్రీనివాస్, చలపతి రాజ్, బషీర్ ,యాకన్న, సురేష్, శివ ,తేజస్ ,సునీల్, శ్రీనివాసాచారి తదితరులు పాల్గొన్నారు.

## తప్పుడు నెంబర్లు వేసి వాహనాలు నడిపితే చీటింగ్ కేసులు నమోదు చేయబడతాయి

**సీఐ కె బాబురావు**



గూడూరు ఏప్రిల్ 12 మేజర్ న్యూస్ (సూర్య ): సరైన పత్రాలు లేకుండా తప్పుడు నంబర్లు వేసి వాహనాలను నడిపిన వారిపై చీటింగ్ కేసులు నమోదు చేయబడతాయని గూడూరు సిఐ కె బాబురావు అన్నారు ఈ సందర్భంగా సీఐ బాబురావు శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేక కేకన్ ఆదేశాల మేరకు వాహనాలకు ఎటువంటి నెంబర్ లేనటువంటి డాక్యుమెంట్స్ లేనటువంటి సుమారు 20 ద్విచక్ర వాహనాలను సీజ్ చేయటం జరిగిందని. తర్వాత డాక్యుమెంట్స్ అన్ని వెరిఫై చేసి వాటిని పంపించడం జరుగుతుందని ఎవరైనా సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపిన తప్పుడు నంబర్లు వేసి వాహనాలు నడిపిన వారిపై చీటింగ్ కేసులు నమోదు చేయబడతాయని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్సై సిహెచ్ నగేష్ పోలీస్స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

పర్వతగిరి( ఏప్రిల్ 12) సూర్య న్యూస్: విద్యుత్ వినియోగ దారులకు విద్యుత్తును శనివారం నిలిపివేస్తున్నట్లు ఏడీఈ చంద్రమౌళి తెలిపారు. ప్రతి నెలసరిగా చేసే మరమ్మతుల కొరకు చౌటపల్లి, మరియు ఏనుగల్లూ సబ్ స్టేషన్ పరిధిలో ఉన్నటువంటి గ్రామాలలో ఉదయం 8:00గా నుండి మధ్యానం 12:00 గ వరకు విద్యుత్ నిలిపివేయబడుతుంది అని అన్నారు.వినియోగ దారులు సహకరించాలని కోరారు

## సీఎం, ప్రభుత్వ వ్యవహారాల సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని కలిసిన మండల పద్మశాలి సంఘం నాయకులు

**సంఘ భవన నిర్మాణానికి సహకారం చేయాలని వినతి**



కేసముద్రం, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు సామల నర్సయ్య ఆధ్వర్యంలో పద్మశాలి సంఘ కుల బాంధవులు సీఎం,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ని హైదరాబాద్ లోని ఆయన స్వగృహంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా సంఘ బాధ్యులు వేం నరేందర్ రెడ్డిని సంఘ భవన నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘం కేసముద్రం మండల అధ్యక్షులు సామల నరసయ్య, ఉపాధ్యక్షులు కాముని కుమార స్వామి,కోశాధికారి మామిడాల శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు చిట్యాల వీరన్న, యూత్ అధ్యక్షులు చెలమల్ల కిరణ్,భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు సామల రమేష్,బొద్దుల సతీష్,గుండు శ్రీనివాస్, బేతు వెంకన్న,సామల లక్ష్మీనారాయణ,సామల వెంకటేశ్వర్లు, జంజిరాల సోమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## వేసవి కాలం మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

### సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి

మహబూబాబాద్,టౌన్,ఏప్రిల్ 12, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 36 వార్డుల్లో తక్షణమే ప్రజలకు ఇబ్బంది లేకుండా నీరు అందించాలని మూడు కోట్ల జంక్షన్ ను అభివృద్ధి చేయాలి. మహబూబాబాద్ మున్సిపాలిటీ చైర్మన్ ను కోరిన సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి శుక్రవారం మహబూబాబాద్ మున్సిపాలిటీ కార్యాలయం దగ్గర జిల్లాలో మరియు 36 వార్డుల్లో ఈ ఎండాకాలంలో మంచినీటి సమస్య తలెత్తకుండా ప్రజలందరికీ మంచినీరు అందించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ ను అజయ్ సారధి రెడ్డి కోరారు. వివిధ వార్డుల్లో కాలనీలో తండాల్లో మంచినీటి సమస్య ఇబ్బందిగా మారిందని. మంచినీటి సమస్య తలెత్తకుండా మహబూబాబాద్ పట్టణ ప్రజలందరికీ మంచినీరు అందించాలని కోరారు. అలాగే మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మూడు కోట్ల సెంటర్ ను అభివృద్ధి చేయాలని గతంలో అధికారులు ప్రజాప్రతినిధులు పలుసార్లు మూడు కోట్ల జంక్షన్ ను అభివృద్ధి చేస్తామని పర్యటించి ఇంతవరకు అభివృద్ధి చేయలేదన్నారు జిల్లా కేంద్రంలో ప్రధాన సెంటర్ అయినా మూడు కోట్ల జంక్షన్ ను వెంటనే అభివృద్ధి చేయాలని మున్సిపల్ చైర్మన్ ను బి అజయ్ సారధి రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మరిపెడ,ఏప్రిల్ 12,మేజర్ న్యూస్(సూర్య): మరిపెడ సబ్ డివిజన్ పరిధిలోని మరిపెడ,ఉల్లేపల్లి,ఎల్లంపేట, చిన్నగూడూరు పెద్ద నాగరం,కౌసల్యదేవిపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శనివారం విద్యుత్ అంతరాయం ఉదయం 8:00గంటల నుండి 10:30గంటల వరకు ఉంటుందని మరిపెడ సబ్ డివిజన్ ఏడిఈ లోక్ నాద్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటన లో తెలిపారు.ఆయా సబ్ స్టేషన్ లో మరమ్మతులు చేపట్టన్నునారని తెలిపారు. సరఫరా లో అంతరాయం ఉంటుంది కాబట్టి ఆయా గ్రామాల లోని రైతులు, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

## పోలింగ్ బూత్ అధ్యక్ష విజయ సంకల్ప సభను విజయవంతం చేయాలి



నర్సంపేట మేజర్ న్యూస్ (సూర్య ): భారతీయ జనతా పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ ఆధ్వర్యంలో శనివారం మహబూబాబాద్ లో జరగనున్న పోలింగ్ బూత్ విజయ సంకల్ప సభను విజయవంతం చేయాలని, రాబోయే పార్లమెంట్ ఎలక్షన్ లో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ప్రొఫెసర్ అజ్మీర సీతారాం నాయక్ గెలుపులో భాగస్వామ్యం కావాలని, ప్రతి బూత్ నుండి అత్యధిక ఓట్లు పడేవిధంగా కార్యచరణ జరపాలని శుక్రవారం పట్టణ అధ్యక్షులు శీలం రాంబాబు కోరారు.ఈ కార్యక్రమంలో పట్టణ బిజెపి ఇన్చార్జ్ గుడిపూడి రాధాకృష్ణ,ప్రధాన కార్యదర్శిలు కొంపెల్లి రాజు, గూడూరు సందీప్, కూనమల్ల పృథ్విరాజ్ ఠాకూర్ రవీందర్ సింగ్, పొదిల్ల రామచందర్, మల్యాల సాంబమూర్తి, ఠాకూర్ శివాంజన్ సింగ్, మల్లాజీ నరేందర్, మధ్యల శ్రీనివాస్, కందికొండ శ్రీనివాస్, కందగట్ల నాగరాజు, కిసాన్ మోర్చా అధ్యక్షులు కందికొండ ప్రభాకర్, ఠాకూర్ విజయ్ సింగ్ ,తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుంది



### బిజెపి జిల్లా అధ్యక్షులు ఎలమంచి వెంకటేశ్వర్లరావు

గూడూరు ఏప్రిల్ 12 మేజర్ న్యూస్ (సూర్య ) : పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతికార్యకర్తకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని బిజెపి జిల్లా అధ్యక్షులు ఎలమంచి వెంకటేశ్వర్లరావు అన్నారు శుక్రవారం రోజున మండల కేంద్రంలో బిజెపి మండల కార్యాలయం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మహబూబాబాద్ బిజెపి అధ్యక్షులు ఎలమంచి వెంకటేశ్వర్లరావు మండల బిజెపి కార్యాలయం రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు అనంతరం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని దేశంలో మళ్ళీ నరేంద్ర మోడీ ప్రభుత్వం రాబోతుందని, ప్రజలందరూ నరేంద్ర మోడీకి బ్రహ్మరథం పడుతున్నారని, ఇండియా కూటమికి ప్రధాన మంత్రి అభ్యర్థులు కరువయ్యారని, అసలు బారాస పార్టీ అభ్యర్థులు పోటీలోనే ఉండరు అని అవినీతిరహిత, సమర్థవంతమైన, సుస్థిర పాలన కోసం ప్రతి ఒక్కరు నరేంద్ర మోడీకి మద్దతు తెలపాలని పార్టీ కోసం కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని కార్యకర్తల త్యాగాల పునాదులపై నిలిచిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని బిజెపి బలమే కార్యకర్తలనిప్రతి ఒక్కరూ ఎన్నికల్లో సైనికుల్లా పనిచేయాలని సూచించారు ఈనెల 13న మహబూబాబాద్ పార్లమెంట్ పరిధిలో జరిగే పోలింగ్ బూత్ విజయ సంకల్ప సభను జయప్రదం చేయాలని ఆయన ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు లింగాల సుధీర్ రెడ్డి మండల అధ్యక్షులు గుండెబోయిన మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షులు మేరెడ్డి



సురేందర్, సీనియర్ నాయకులు పడాల నాగరాజు, బత్తుల లక్ష్మణ్, కోరే అనిల్, బండి వెంకన్న, బ్రహ్మచారి, శ్రీనివాస్, సాయిబాబా, సురేష్ ,సాయి, నాగరాజు, ముత్యం సురేష్, బొలగాని సాయిబాబా, పుట్ట ఐల్లయ్య, మల్లికార్జున్, సీతారాం నాయక్, హంజ నాయక్, డి శ్రీనివాస్, చంద్రశేఖర్, శ్రీకాంత్, నరేష్, రామ్మూర్తి తదితర పోలింగ్ బూత్ అధ్యక్షులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# కడియం కావ్యని ఎవరు వ్యతిరేకించడం లేదు

### కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య

వర్ధన్నపేట ఏప్రిల్ 12(మేజర్ న్యూస్ సూర్య): వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ బీజేపీ , పార్టీలో,పార్టీలు మరె దలిత నాయకులే కావ్య ను, మాత్రమే వ్యతిరేకిస్తున్నారు ఎందుకంటే వాళ్లకు కాంగ్రెస్ పార్టీ అంటేనే ఒక్క రకమైన భయం పట్టుకుంది,దేశములో ,రాష్ట్రములో ఎన్నో రాజకీయ పార్టీలు ఉన్నాయి ఏ పార్టీకి ఉండే విధానం , ఆ పార్టీలకు ఉంటాయి .బిఆర్ఎస్ బీజేపీ , పార్టీ నాయకులు మాదిగ,మాల,బైండ్ల అనే సెంటిమెంట్ ఉపయోగించి కాంగ్రెస్ పార్టీలో ఉన్న దళిత కార్యకర్తలను డైవార్ట్ చేసే కుట్ర చేస్తున్నారు. ఆ కుట్రలో పడకుండా జాగ్రత్తగా ఉండాలని నా దళితులను వెడుకుంటున్న. ఎన్నో యేండ్ల నుండి మన తాతలు కాంగ్రెస్ పార్టీ,మన తండ్రులు కాంగ్రెస్ పార్టీ,వారసత్వంగా మనతరం మనం కాంగ్రెస్ పార్టీ లో,పని చేస్తున్నాం,నేటి సమాజములో గౌరవంగా జీవిస్తున్నాం అంటే ఆందుకు కారణం కాంగ్రెస్ పార్టీ నే కదా.? గత 10 సంవత్సరాల నుండి బిఆర్ఎస్ పార్టీలో పని చేసి లబ్ది పొందిన దళిత సోదరులు కాంగ్రెస్ పార్టీలో పని చేస్తున్న దళితులను డైవార్ట్ చేసే ప్రయాత్నం చేస్తున్నారు.అదే విధంగా 10 సంవత్సరాలుగా వర్ధన్నపేట నియోజక వర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే గా ఉన్న అరూరి రమేష్ నియోజకవర్గంలో



మాదిగలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేసి నియోజకవర్గానికి వచ్చిన నిధులను కమీషన్ లకు కాకృతి పడి మాదిగలకు అన్యాయం చేసి ఇప్పుడు నీతులు చెప్పడం విడ్డూరంగా ఉంది.ఏ ఒక్క మాదిగ కు,పని చేయని వారు,తన స్వార్ధంతో బీజేపీ పార్టీలో కి చేరి బీజేపి అభ్యర్థి గా పోటిచేస్తున్నాడు ,బిఆర్ఎస్ లో, ఏ పని చేయలేదు కాబట్టే ప్రజలు ఓడించారు,పై గా ఆరూరి స్థానికత గురించి మాట్లాడుతాడు,వర్ధన్నపేట లో స్థానికుడివా? మీరు బీజేపీ అభ్యర్థి డిపాజిట్ అయిన వస్తాదా? రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావడం కోసం మనం కడియం కావ్య ని గెలుపించుకొని సోనియాగాంధీకి బహుమానంగా ఇవ్వాలని దళిత సమాజానికి విజ్ఞప్తి చేస్తున్నాం.అని పేర్కొన్నారు.

## ఐకెపి వరిధ్యాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ సంధ్యారాణి



పర్వతగిరి (ఏప్రిల్ 12 )సూర్య న్యూస్: పర్వతగిరి గ్రామంలో లో ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి సందర్శించి కమిటీ సభ్యులు, రైతులు, హమాలీలు సిబ్బందితో మాట్లాడారు. తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. రైతులు నాణ్యమైన దాన్యం తీసుకొచ్చి గవర్నమెంట్ నిర్ణయించిన ధరను పొందాలని అన్నారు. తేమ శాతం 17% కంటే తక్కువగా ఉంటే, వెంటనే కాంటాలు పెట్టి, ట్రాన్స్ పోర్ట్ చేసి, ట్యాబ్ ఎంట్రీ చేసి రైతుకు డబ్బులు వచ్చే విధంగా చూడాలని చెప్పినారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీమతి కౌసల్య దేవి డిఎంఒ సంధ్యారాణి , డి సి ఎస్ ఓ శివప్రసాద్ రెడ్డి తాసిల్దార్ వెంకటస్వామి , డి పి ఎం భవాని , ఏ పి ఎం సుధాకర్ , తోటకూర కృష్ణమూర్తి సీసీలు కాంతయ్య, సుధాకర్, , ఇౖఅ లు రజిత జ్యోతి రమేష్ కరుణ, కమిటీ సభ్యులు, రైతులు, హమాలీలు పాల్గొన్నారు

## చిన్న కోడెపాకలో నేడు విగ్రహ ప్రతిష్ఠ

### ముఖ్య అతిథిగా శ్రీ శ్రీ దత్త విజయానద స్వామీజీ




భూపాలపల్లి రూరల్ ఏప్రిల్ 12 మేజర్ న్యూస్ సూర్య: గౌరికొత్తపల్లీ మండలంలోని చిన్నకొడేపాక (దత్తపల్లి) గ్రామంలో శనివారం ఉదయం అనఘాదేవి సమేత విగ్రహ ప్రతిష్టాపన, కుంభాభిషేకం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ ఆలయ ప్రతిష్టాపన కార్యక్రమానికి శ్రీ శ్రీ దత్త విజయనంద తీర్థ స్వామీజీ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

## అక్రమంగా నిల్వచేసిన ఇసుక స్వాధీనం



చిట్యాల, ఏప్రిల్ 12 మేజర్ న్యూస్: చలివాగు నుంచి అక్రమంగా తీసుకువచ్చి నిల్వ చేసిన ఇసుకను రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని నవాబుపేట శివారులో గుర్తు తెలియని వ్యక్తులు ఇటీవల చలి వాగు నుండి ఇసుకను నిలువ చేశారు. గ్రామంలో ఇసుక నిలువ చేసిన సమాచారం అందుకున్న రెవెన్యూ ఇన్స్ పెక్టర్ భాస్కర్ల రాజు శుక్రవారం గ్రామానికి వెళ్లి ఇసుకను స్వాధీనం చేసుకున్నారు. ఇసుకను రవాణా చేసేందుకు సిద్ధం చేసుకున్న వారి ఆటలను అరికట్టమని ఆర్ఐ రాజు తెలిపారు. స్వాధీనం చేసుకున్న ఇసుకను గ్రామ పంచాయతీ సిబ్బందికి అప్పగించారు. ఈ దాడులలో రెవెన్యూ సిబ్బంది దేవేందర్ రెడ్డి కారోబారు సత్య నారాయణ ఉన్నారు.

# ప్రయాణికులకు షెల్టర్ ఏది...!



## బస్సు షెల్టర్ లేక ఎండలోనే ప్రయాణికులు

### సౌకార్యలు లేని జిల్లా కేంద్రంలోని తొర్రూర్ బస్టాండ్

మహబూబాబాద్,టౌన్,ఏప్రిల్ 12, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లాలోని రెండో బస్టాండ్ గా పిలవబడేది తొర్రూర్ బస్టాండ్ జిల్లా కేద్రం లోని ఇంద్ర గాంధీ సెంటర్లో పేరుకి తొర్రూర్ బస్టాండ్ గా పిలవబడుతూ ఇక్కడ సరైన సౌకర్యాలు లేక ప్రయాణికులు,సిబ్బంది చాలా ఇబ్బందికి గురవుతున్నారువేసవి కాలం దృష్ట్యా ప్రయాణికులు ఎండల తీవ్రతతో బస్సుల కోసం పడిగాపులు కాస్తూ ఉంటున్నారు. గంట గంటకు ఒక బస్సు వస్తుంటది,పోతుంటదిఎంతోమంది ప్రయాణికులు వస్తుంటారు, పోతుంటారు కానీ కూర్చోవడానికి నీడ పట్టున ఉండడానికి ఒక సరైన షెటర్ లేకపోవడం వల్ల చంటి పిల్లల్ని తో వచ్చిన ప్రయాణికులు,వృద్ధులు విద్యార్థులు ఎండ తీవ్రత ఎక్కువ అవ్వడంతో ఏం చేయాలో తోచక సరైన షెల్టర్ లేని బస్టాండ్ లోని బస్సుల కోసం ఎదురుచూస్తున్నారు.కొద్దిపాటి వర్షం కురిసినా తలదాచుకునేందుకు చోటులేక లగేజీలు, పిల్లాపాపలతో తడవాల్సి వస్తోంది. ఆర్టీసీ డిపో మేనేజర్, మున్సిపాలిటీ కమిషనర్ స్పందించి ప్రయాణికులకు నీడ ఉండే విధముగా బస్టాండ్ లో షెటర్ వేసి ప్రయాణికులను,



ప్రయాణికులను గమ్యానికి చేరవేసే ఆర్టీసీ డ్రైవర్లకు,కండక్టర్లకు ఎండ తీవ్రత తాకకుండా ఆదుకోవాలని అలాగే మంచినీటి కోసం చలివేంద్రాన్ని ఏర్పాటు చేయాలని పట్టణ ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు.

# అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు



## రెండు లారీలు జెసిబి పట్టివేత

### టేకుమట్ల ఎస్ఐ గోగికారి ప్రసాద్

టేకుమట్ల ఏప్రిల్ 12 మేజర్ న్యూస్ సూర్య : చలి వాగు, మానేరు వాగు పరివాహక ప్రాంతాల నుండి అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్టం పరిధిలో కఠిన చర్యలు తప్పవని టేకుమట్ల ఎస్ఐ గోగికారి ప్రసాద్ శుక్రవారం హెచ్చరించారు. మానేరు వాగు, చలి వాగు పరివాహక ప్రాంతాల నుండి ఇసుక అక్రమ రవాణా జరుగుతుందనే విశ్వాసనీయ సమాచారం మేరకు టేకుమట్ల మండలంలోని బోర్నపల్లి గ్రామ శివారులో ఎస్ ఐ గోగికారి ప్రసాద్ తనిఖీలు నిర్వహించగా మానేరు వాగులో ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా రెండు లారీలు జెసిబి తో నింపిన వి లభ్యమైనాయని ఆయన తెలిపారు. ఎస్ ఐ గోగి కారి ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం నల్గొండ జిల్లా కట్టంగూరు మండలంలోని రాచకొండ సతీష్ టీఎస్ 30 టి 9459 అనే నెంబర్ గల లారీ, కత్తుల నరసింహ గ్రామం లింగ వారి గూడెం, మండలం సంస్థాన్ నారాయణపూర్ జిల్లా యాదాద్రి టీఎస్ 07 యూజీ 1115 ఇట్టి రెండు లారీల ఓనర్ అయిన ఎస్.కె ఇమ్రాన్ అనే వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

టేకుమట్ల మండలం బూర్నపల్లి గ్రామానికి చెందిన రేణికుంట్ల సుమన్, జమ్మికుంటకు చెందిన సదానందంలో లారీలను పిలిపించి జెసిబి తో ఇసుక నింపి అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని,జెసిబి డ్రైవర్, ఓనర్ కటకం సాయిరాం, బోర్నపల్లి గ్రామానికి చెందిన,సుమన్, సదానందం తప్పించుకున్నారని, ఇద్దరు లారీ డ్రైవర్లు, లారీల ఓనర్, జెసిబి ఓనర్, ఇసుక తరలింపు సహకరించిన ఇద్దరు కలిపి ఆరుగురు పై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ గోగికారి ప్రసాద్ తెలిపారు. ఈ తనిఖీలలో ఏ ఎస్ ఐ పింగిలి అమరేందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ టి రమేష్, కానిస్టేబుల్స్ వి మహేందర్, బి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నారాయణ హైస్కూల్ త్రీడీ సినిమాల ప్రదర్శన



గణపురం ఏప్రిల్ 12 మేజర్ న్యూస్ సూర్య:మండల కేంద్రంలోని శ్రీ నారాయణ పాఠశాలలో అంతరిక్షం , సముద్ర ప్రపంచం పై అవగాహన కోసం 3డి సినిమాలను శుక్రవారం ప్రదర్శించారు. ఎల్కేజీ నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు పాల్గొని ఆధునిక సాంకేతికను తెలుసుకున్నారు. ప్రస్తుత విద్యావ్యవస్థకు సాంకేతికత ఎంతగా తోడ్పడుతుందో ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు పాఠశాలలో ఇటువంటి గొప్ప కార్యక్రమాలు మరిన్ని కార్యక్రమాలు అందించినందుకు విద్యార్థులు యాజమాన్యాన్ని అభినందించారు. గ్రామీణ ప్రాంతం అయినప్పటికీ తమ పిల్లలకు ఇంత గొప్ప నాణ్యమైన విద్యను అందించినందుకు తల్లిదండ్రులు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. తక్కువ ఫీజుతో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నందుకు తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఎన్.రవి, కరస్పాండెంట్ ఎ.భానుచందర్, ప్రిన్సిపాల్ ఎ.స్రవంతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్రికెట్ క్రీడాకారులక దుస్తుల అందజేత



చిట్యాల, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్: మండల కేంద్రంలో నిర్వహిస్తున్న చిట్యాల క్రికెట్ ప్రీమియర్ లీగ్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలో పాల్గొన్న డ్రీమ్స్ లెవెన్ క్రీడ జట్టుకు ఎంజాల బిక్షపతి స్మారకార్థం ఎంజాల రాజు ఆధ్వర్యంలో గంగాధర రాజు అందజేశారు. టోర్నమెంటులో క్రీడా జట్టు గెలుపొంది ట్రోపిని అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు కటుకూరి నరేందర్, నేపాలి రాకేష్, టీం జట్టు క్రీడాకారులు బండి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసులకు ప్రత్యేక రిజర్వేషన్లు కల్పించాలి

### ఆదివాసి నాయకపోడు సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బుచ్చయ్య



డోర్నకల్ ఏప్రిల్ 12: మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్రంలో ఆదివాసులరందరూ ఆర్థికంగా,విద్య,వైద్య రంగాలతో పాటు అనేక రంగాల్లో వెనుకబడి ఉన్నారని ఆదివాసి నాయకపోడు సేవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పనుల.బుచ్చయ్య ఆవేదన వ్యక్తం చేశాడు.డోర్నకల్ మండలం బూరుగుపాడు గ్రామాన్ని ఆదివాసి నాయకపోడు సేవా సంఘం పర్యటించింది.ఈ సందర్భంగా ఆదివాసి నాయక పోడు సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పనుల బుచ్చయ్య మాట్లాడుతూ ఆదివాసీలకు ప్రభుత్వం ప్రత్యేకంగా రిజర్వేషన్లను అమలు చేసేందుకు ప్రత్యేక చట్టం తీసుకువచ్చి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆదివాసీలు వారి కుటుంబ సభ్యులకు విద్యా,వైద్యం,ఉపాధి అవకాశాలపై ప్రత్యేకమైన చర్యలు చేపట్టి వారి జీవన విధానంలో వెలుగు నింపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివాసీలు చేస్తున్న న్యాయమైన పోరాటానికి ప్రభుత్వం మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పులి.శ్రీను జిల్లా ప్రధా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,చిర్ర వీరభద్రం,చిర్రా.శ్రీను,ముత్యాలరావు,సాయికుమార్,ఇటుక.పద్మ తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపకు కాంగ్రెస్ జోరు



మహబూబాబాద్,టౌన్,ఏప్రిల్ 12, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణంలోని డిసిసి అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, మహబుబాబాద్ శాసనసభ్యులు డా.మురళి నాయక్ ఆదేశానుసారం శుక్రవారం మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి కేంద్ర మాజీ మంత్రివర్యులు పోరిక బలరాం నాయక్ గెలుపు కొరకు పట్టణంలో స్థానిక రామాలయం కూరగాయల మార్కెట్ వద్ద కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య ఆధ్వర్యంలో గడప గడపకు ప్రచారం చేశారు. సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ ప్రచారం చేస్తున్న సందర్భంలో ప్రజల్లో వచ్చే స్పందన కాంగ్రెస్ పార్టీ పథకాల గురించి ఏ విధంగా ప్రజలకు పథకాలు ఉపయోగం అవుతున్నాయో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన అన్ని వర్గాల ప్రజలకు, అందుతున్నాయని ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందని అదే కాకుండా తప్పకుండా కేంద్రాల్లో కాంగ్రెస్ గవర్నమెంట్ వస్తుందని, అట్టహాసంగా మొదలైన ఈ యొక్క ప్రచార కార్యక్రమం, అద్భుతంగా



కొనసాగిందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు, మహిళా జిల్లా అధ్యక్షులు నునవత్ రాధా, టీపీసీసీ ఓ బి సి స్టేట్ జాయింట్ కోఆర్డినేటర్ పిండ్రాల రాందాసు, ఎస్టీ సెల్ మాజీ అధ్యక్షులు ప్రసాద్ నాయక్, ఎన్ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు, రియాజ్ అన్సారి, యూత్ కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ వంశీ, మహిళా జిల్లా ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి, మహిళ మండల అధ్యక్షులు స్వర్ణలత, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సత్యమనోరమ్మ, మహిళా ఏ బ్లాక్ అధ్యక్షులు, విజయలక్ష్మి, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి పూర్ణచందర్, పట్టణ ప్రధాన కార్యదర్శిలు, చిరంజీవి, గండు కార్తిక్,సలీం టౌన్ వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ కాంగ్రెస్ నాయకులు, రామరాజు ఉపేందర్, దేవ్ సింగ్, అరుణ్, రిజ్వాన్, పిట్టల నవీన్, నాయకులు, యకాన్న, వీరన్న,భాస్కర్, మీయ, దండెం వెంకన్న, మైనార్టీ సెల్ కార్యదర్శి, కలీం తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలలో గెలుపు ఓటములు సహజం

### క్రికెట్ పోటీలను ప్రారంభించిన సీఐ మల్లేష్

చిట్యాల, ఏప్రిల్ 12 మేజర్ న్యూస్: క్రీడలతోనే మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని క్రీడలలో గెలుపు ఓటములు సహజమని క్రీడా స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని సర్కిల్ ఇన్ స్పెక్టర్ మల్లేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార మైదానంలో సిసిపిఎల్ (చిట్యాల క్రికెట్ ప్రీమియర్ లీగ్) అధ్యక్షులు చింతల మహేందర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలకు సిఐ మల్లేష్ యాదవ్ ప్రారంభించారు. క్రీడాకారుల మధ్య జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా సిఐ క్రికెట్ ఆడుతూ క్రీడాకారులను అభిమానులను





ఉత్సాహపరిచారు. అనంతరం సిఐ మాట్లాడుతూ క్రీడాకారులు సాధించిన ప్రతి విజయం ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. క్రీడాకారులను ప్రోత్సాహించి సమాజానికి ఉపయోగపడేలా తీర్చి దిద్దాల్సిన భాధ్యతలు ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. క్రీడలపై ఆసక్తిని పెంపొందించేలా క్రీడా పోటీలు నిర్వహించడం హర్షనీయమని, ఇలాంటి టోర్నమెంట్ నిర్వహిస్తూ అంకిత భావంతో పని చేస్తూ క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సిసిపిఎల్ కార్యదర్శి పిట్టల అనిల్, వేల్పుల రాజకుమార్, గడ్డం సాయి నితిన్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొత్తపెల్లి రాము, సీనియర్ క్రీడాకారులు కట్కూరి నరేందర్, తౌటం నవీన్, నేపాలి రాకేష్, లవన్ బాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకే తాను ముక్కలు కడియం, ఆరూరి



**10 ఏండ్లు అధికారంలో**

**ఉండి వరంగల్ కు చేసింది ఏమీ లేదు**

**మాదిగ బిడ్డగా మీ ముందుకు వస్తున్న**

**వరంగల్ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తా**

**ఆర్ పి ఐ పార్టీ మూడు పార్లమెంట్ స్థానాలకు పోటీ**

**ఆర్.పి.ఐ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పసుల రవికుమార్**

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్ : ఆరూరి రమేష్ కడియం శ్రీహరి ఒకే తాను ముక్కలు అని రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు పసుల రవికుమార్ అన్నారు. శుక్రవారం హనుమకొండ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రవికుమార్ మాట్లాడుతూ పది సంవత్సరాలు అధికారం పార్టీలో ఉండి వరంగల్ ప్రజలకు ఏమీ చేయని కడియం శ్రీహరి, ఆరూరి రమేష్ లకు వరంగల్ ప్రజలను ఓట్లు అడిగే నైతికత లేదు అని అన్నారు. బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్థాపించిన రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా ద్వారా మాత్రమే దళిత బహుజనులకు హక్కులు సాధించబడతాయని తెలిపారు. రిపబ్లిక్ అండ్ పార్టీ ఆఫ్ ఇండియా ద్వారా జాతీయ అధ్యక్షుడు, కేంద్రమంత్రి రాందాస్ అత్రవాల సూచనల మేరకు తెలంగాణ రాష్ట్రంలో మూడు పార్లమెంటు నియోజకవర్గం పోటీ చేస్తున్నామని తెలిపారు. మాదిగ బిడ్డగా మాదిగ ప్రయోజనాల కోసం పని చేసే తనను వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ఈసారి పార్లమెంటు ఎన్నికలలో ఆరూరి రమేష్ గెలిచిన, కడియం కావ్య గెలిచినా వరంగల్ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే విధంగా తయారవుతుందని ఎద్దేవా చేశారు. కడియం శ్రీహరి తన బిడ్డ భవిష్యత్తు గురించి ఆరాటపడుతుంటే, ఆరూరి రమేష్ తను అక్రమంగా సంపాదించుకున్న ఆస్తులను కాపాడుకునేందుకు ఆరాటపడుతున్నారు ప్రజల కోసం ప్రజల సంక్షేమం కోసం వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసేందుకు తను సిద్ధంగా ఉన్నానని ప్రజలు అర్థం చేసుకొని పార్లమెంట్ ఎన్నికల్లో తనకు అధిక మెజార్టీ ఇచ్చి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్పిఐ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్‌లో ఉపాధి అవకాశాలు కల్పించాలి: పెద్దంపేట గ్రామస్తులు

భూపాల్ పల్లి రూరల్ (మహాదేవపూర్), ఏప్రిల్ 12, మేజర్ సూర్య న్యూస్: మహాదేవపూర్ మండలం పెద్దంపేట గ్రామ శివారులోని ఒకటవ నంబరు ఇసుక రీచ్ లో ఉపాధి అవకాశాలు కల్పించాలని పెద్దంపేట గ్రామస్తులు ఇసుక రీచ్ వద్దకు వెళ్లి యజమానులతో సంప్రదింపులు జరిపారు. సానుకూలంగా స్పందించిన ఇసుక రీచ్ యాజమాన్యం గ్రామస్తులతో కలిసి వారి అభిప్రాయాలను అడిగి ఇసుక రీచ్ లో ఉపాధి కోసం వచ్చేవారు నిర్మొహమాటంగా రావచ్చని .. గ్రామ అభివృద్ధికి సంబంధించిన తోడ్పాటు అందిస్తానని యజమాని హామీ ఇచ్చారు. ఒకవేళ ఇంకేమైనా సందేహాలు ఉన్నచో గ్రామస్తులందరూ ఏకమై ఒక నిర్ణయానికి వచ్చిన తర్వాత మీ కోరికలు ఏమైనా ఉంటే వారం రోజుల వరకు ఇక్కడే ఉంటానని మీ కోరికలు ఏమిటో వారంలోపు తెలియజేయాలని ఇసుక క్వారీ యజమానులు తెలిపినట్లు గామాస్తులు తెలిపారు.



## మహిళను మోసం చేసి బెదిరించిన వ్యక్తి అరెస్ట్

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్ : మహిళను మోసం చేసి బెదిరించిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు హన్మకొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ సతీష్ తెలిపారు. సిఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం చిర్లవంచ గ్రామానికి చెందిన మామిడి వెంకటేశ్ అలియాస్ కిరణ్ కుమార్ శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన మహిళాను తను పోలీస్ డిపార్ట్మెంట్ లో పని చేస్తున్నానని పెండ్లి చేసుకుంటానని, ఇల్లు రిజిస్ట్రేషన్ చేయించుతానని మాయ మాటలు చెప్పి ఆ మహిళా నుండి బంగారు చైన్, బంగారు ఉంగరం, బంగారు గోపిత్రాడు తీసుకొని, పెండ్లి చేసుకోకుండా తిరుగుతూ అడిగితే చంపుతానాని బెదిరించి లక్ష రూపాయలు ఫోన్ పే ద్వారా తీసుకొని ఇంకా డబ్బుల గురుంచి బెదిరించినడని మహిళ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా శుక్రవారం నమ్మదగిన సమాచారంతో ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో హన్మకొండ బస్ స్టాండ్ వద్ద నేరస్తున్ని అరెస్టు చేసినట్లు తెలిపారు. నేరస్తుని నుండి10 గ్రాముల బంగారు గోపిత్రాడు,నేరస్తుని పేరు ఉన్న నకిలీ పోలీస్ డిపార్ట్మెంట్ ఐడి కార్డ్, మరికొన్ని డిపార్ట్మెంట్ ఫోటోలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సమాజంలో జరుగుతున్న మోసాల పట్ల ప్రజలంతా ప్రముత్తంగా ఉండాలని ఈ సందర్భంగా సిఐ సూచించారు.




## వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ సుధీర్ కుమార్



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 12 ,మేజర్ న్యూస్: వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానం నుండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా డాక్టర్. మారేపల్లి సుధీర్ కుమార్ ను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారు ప్రకటించారు. హన్మకొండ జిల్లా వాసిగా డాక్టర్ సుధీర్ కుమార్ హన్మకొండ జిల్లా పరిషత్ చైర్మన్ గా కొనసాగుతున్నారు. 2001 నుండి తెలంగాణ ఉద్యమకారుడిగా, పార్టీ కి విధేయుడుగా, అధినేత తో కలిసి పనిచేస్తున్న సుధీర్ కుమార్ సరైన అభ్యర్థిగా ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ ముఖ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ మేరకు అందరితో చర్చించి వారి సలహా సూచనలమేరకు అధినేత కేసీఆర్, సుధీర్ కుమార్ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసి ప్రకటించారు.

## నేటి ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయండి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్**



టేకుమట్ల ఏప్రిల్ 12 మేజర్ న్యూస్ సూర్య : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని పంగిడిపల్లి గ్రామ శివారులో గల అమ్మ గార్డెన్ లో నేడు( శనివారం) జరిగే ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య పోటీ చేస్తున్నారని, వరంగల్ పార్లమెంటు పరిధిలో కడియం కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించడం కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో సమావేశం కావడానికి భూపాలపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు విచ్చేయుచున్నారని మండలంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ శాఖ అధ్యక్షులు మండల నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ కోరారు

## ప్రజా పంపిణీ బియ్యం పట్టివేత



భూపాలపల్లి రూరల్ (మహాదేవపూర్ )ఏప్రిల్ 12 మేజర్ న్యూస్ సూర్య జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం గ్రావిటీ కెనాల్ వద్ద 25 క్వింటాళ్ల ప్రజా పంపిణీ బియ్యాన్ని కాలేశ్వరం పోలీసులు పట్టుకున్నారు. శుక్రవారం ఉదయం వాహనాల తనిఖీలు చేస్తున్న సమయంలో అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నామని కాలేశ్వరం ఎస్సై భవాని సేన్ తెలిపారు. ఈ మేరకు బియ్యాన్ని వాహనాన్ని స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. మంచిర్యాల జిల్లా చెన్నూరుకు చెందిన రమేష్ ,ఎల్లక్కపేట కు చెందిన రాజిరెడ్డి అనే వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై భవాని సేన మాట్లాడుతూ అక్రమంగా పిడిఎస్ బియ్యం రవాణా చేసిన నిల్వచేసిన చట్టపరమైన చర్యలు చేపడతామని పేర్కొన్నారు.



## శ్రీ లక్ష్మీనరసింహ ఇన్ఫ్రా డెవలపర్స్ ప్రారంభం

హనుమకొండ టౌన్, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్ : హనుమకొండ వడ్డేపల్లిలో నూతనంగా నిర్మించిన శ్రీ లక్ష్మీనరసింహ ఇన్ఫ్రా డెవలపర్స్ ను ఘనంగా శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్లు కే. రాజు, సిహెచ్. రాహుల్ లు మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగంలో నూతన ఒరవడిని సృష్టిస్తూ ఫ్లాట్లు తీసుకున్న కస్టమర్లకు ఫ్లాట్ తో పాటు చెట్ల ద్వారా లాభం చేకూరె విధంగా తొర్రూరు సమీపంలో 28 ఎకరాలు, సూర్యాపేట పరిసరాలలో 25 ఎకరాలలో వెంచర్ చేసి ప్రజలకు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. 50 మంది మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ తో మార్కెటింగ్ రంగంలో ఎప్పుడు లేని విధంగా ఎంప్లాయిస్ కు సాలరీ తో పాటు వారి కెరీర్ ను డెవలప్ చేయాలనే ఉద్దేశంతో ముందుకు పోతున్నామని తెలిపారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు వచ్చే విధంగా తమ వెంచర్లలో ఫ్లాట్లు ఉన్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు స్వాతి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# దళారుల చేతుల్లో రైతులు మోసపోవద్దు



### అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి

రాయపర్తి ఏప్రిల్ 12(మేజర్ న్యూస్ సూర్య): రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని ఈ కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకొని ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే అమ్ముకొని మద్దతు ధర పొందాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి కోరారు శుక్రవారం మండలంలోని పెరిక వేడు గ్రామంలోని ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి పరిశీలించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు దళారుల చేతిలో మోసపోవద్దని ఉద్దేశంతోనే ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని ఈ కేంద్రానికి తరలించి మద్దతు ధర పొందాలన్నారు.

కేంద్ర నిర్వాహకులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కరగకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు ప్రభుత్వ నిబంధనలకు లోబడి కేంద్రాలను నడిపించాలన్నారు ఆమె వెంట డి ఎస్ ఓ శివప్రసాద్ డి ఆర్ డి ఓ పి డి కౌసల్యాదేవి సివిల్ సప్లై డిఎం సంధ్యారాణి తాసిల్దార్ శ్రీనివాస్ ఆర్ఐ సురేందర్ ఐకెపి నిర్వాహకులు అలివేలు మంగమ్మ దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే వ్యక్తిగత విమర్శలు

**కులమతాలతో బిజెపి నాయకుల రాజకీయం**

**కబ్జాలకు కేరాఫ్ అడ్రస్ ఆరూరి రమేష్**

**వరంగల్ కు బిజెపి చేసింది ఏమీ లేదు**

**రెండు లక్షల పై మెజార్టీతో కావ్య గెలుస్తుంది**

పరకాల ఎమ్మెల్యే, కాంగ్రెస్ వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ రేవూరి ప్రకాష్ రెడ్డి



హనుమకొండ టౌన్, ఏప్రిల్ 12, మేజర్ న్యూస్ : ఓటమి భయంతోనే ఆరూరి రమేష్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య పై వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారని పరకాల ఎమ్మెల్యే, కాంగ్రెస్ వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు,వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఎంపీ పసునూరి దయాకర్ లతో కలిసి రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ పైన తప్పుడు విమర్శలు చేస్తూ ఎన్నికలలో లబ్ది పొందాలని చూస్తున్నారని అన్నారు. బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ బీజేపీ వరంగల్ కు ఏం చేసిందో చెప్పడంతో పాటు తాను ఎంపీగా గెలిస్తే ఏం చేస్తానో చెప్పాలి కానీ కాంగ్రెస్ అభ్యర్థి పైన తప్పుడు వ్యాఖ్యలు చేస్తూ కులాలు మతాల పేరుతో రాజకీయం చేస్తున్నారని అన్నారు. వరంగల్లో పుట్టి వరంగల్ లో పెరిగి వరంగల్ లో ఉద్యోగం చేస్తున్నా కడియం కావ్య గుంటూరుకు చెందిందని ప్రచారం చేయడం విడ్డూరం అన్నారు. ముస్లిం అభ్యర్థిని ప్రేమ వివాహం చేసుకున్నందుకు కావ్య దళిత బిడ్డ కాదు అనడం సుప్రీంకోర్టు తీర్పును తప్పు పట్టడమే అన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ చేయని పనులను 100 రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించిందని అన్నారు. ఎవరు ఎన్ని మాట్లాడినా ఎమ్మెల్యేల సహకారంతో రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కావ్య రెండు లక్షలకు పైగా మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ బీజేపీ నాయకులు సంకుచిత ధోరణితో, మిడి మిడి జ్ఞానంతో మాట్లాడుతున్నారు.సుప్రీం కోర్టు తీర్పు చెప్పింది మతం మారినంత మాత్రాన కులం మారదు అని అయినా ఆరూరి రమేష్ మతం గురించి మాట్లాడడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు. రమేష్ లాగా భూ కబ్జాలు, రియల్ ఎస్టేట్ లు చేసి తను కోట్ల ఆస్తులు సంపాదించలేదు. నిజాయితీ పెట్టుబడిగా రాజకీయాల్లో కొనసాగుతు వచ్చినా అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ ముందుకు పోతున్నా ఉన్నారు. సామాన్య కార్యకర్తగా ఉన్న రమేష్ ను క్లాస్ వన్ కాంట్రాక్టర్ గా చేసింది తానే అయినా తనను వెన్నుపోటు పొడిచాను అనడం సిగ్గుచేటు అన్నారు. మండలానికి గెస్ట్ హౌస్ నిర్మించుకొని రమేష్ చేస్తున్న భూ దందాలు అందరికీ తెలుసు అని అన్నారు. మందకృష్ణ మాదిగ తన వ్యక్తిగతంగా విమర్శిస్తున్నారు మాదిగలకు అన్యాయం చేస్తున్నదే మందకృష్ణ అన్నారు.. బిజెపి పార్టీకి దళితులన్నా, మైనార్టీలను విపరీతమైన ద్వేషం. అందుకే దేశంలో దళితులపైన దాడులు చేపిస్తూ నిత్యం మతాలను కులాలను రెచ్చగొడుతూ ఉంటారు అలాంటి బీజేపీ పార్టీకి మందకృష్ణ బిజెపికి మాదిగలు ఓటు వేయాలని అడగడం తన స్వార్ధ రాజకీయాలకు నిదర్శనం అన్నారు. వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ బిజెపి నాయకులకు ఓటమి భయం పట్టుకొని ప్రజలకు ఏం చేస్తారో ఏం చేశారో చెప్పకుండా తన వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. కులమత రాజకీయాలు చేసి పబ్బం గడుపుకోవాలని చూస్తున్న బిజెపికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. తను వరంగల్ లోని పుట్టి వరంగల్ లోనే పెరిగి వరంగల్ లోని ఉద్యోగం చేసినప్పటికీ స్థానికురాలను కాను, దళితురాలను కాదు అని విమర్శించడం తగదన్నారు. తాను సమ్మక్క సారమ్మ స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి వచ్చాను. రాణి రుద్రమ పౌరుషాన్ని అందిపుచ్చుకొని పనిచేస్తానని అన్నారు. ఆరూరి రమేష్ లాగా భూకబ్జాలు చేసే అక్రమ ఆస్తులు కాపాడుకునేందుకు పార్టీ మారలేదని అన్నారు. ఇప్పటికైనా రమేష్ పద్ధతి మార్చుకొని తను ఎంపీగా గెలిస్తే ఏం చేస్తానో చెప్పి ప్రచారం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలోడీసిసిబి చైర్మన్ మార్నెని రవీందర్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.